న్యూ ఇయర్ వేడుకలకు వేళాయే..

- 2025కు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు
- పాలమూరుతోపాటు పట్టణాలు, గ్రామాల్లో ఉత్సవాలు
- డీజేలతో సందడి చేయడానికి సిద్ధమవుతున్న ప్రజలు

మహబూ బ్‌నగర్, డిసెంబర్ 30 : మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాతోపాటు జిల్లాలోని జడ్చర్ల, దేవరకద్ర పట్టణాలు, గ్రామాలు డిసెంబర్ 31 వేడుకలు చేసుకునేందుకు సిద్ధమ వుతున్నాయి. పాలమూరు పట్టణంలోని ప్రధాన హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో, ప్రముఖ విద్యాసంస్థల తోపాటు ప్రధాన రోడ్లపై 2024కి బైబై చెబు తూ.. 2025కు స్వాగతం పలికేలా ప్లాన్ చేసుకుంటున్నారు. గ్రామాల్లో డీజేలు ఏ ర్పాటు చేసుకొని కొత్త సంవత్సరానికి స్వా గతం చెప్పేందుకు రెడీ అయ్యారు. పురు షులకు ఏ మాత్రం తక్కువ కాకుండా మహిళలు కూడా వేడుకల్లో పాల్గొననున్నారు. మరో వైపు చలి తీవ్రత ఉండడంతో మంటలు ఏర్పాటు చేసుకొని చలిమంటలు కాచుకుంటూనే వేడుకలు నిర్వ హించేలా ప్లాన్ చేసుకుంటున్నారు.

కుటుంబాలతో సందడి..

ఈ సారి చాలా కుటుంబాలు డిసెంబర్ 31 వేడుకలను ఒకేచోట చేసుకు నేలా ప్లాన్ చేశాయి. ఆయా కుటుంబాలు పల్లెలో చిన్న పాటి ఫంక్షన్ల మాదిరిగా జరుపుకోనున్నాయి. అదేవిధంగా పాఠశాలల్లో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకొనున్నారు. ఇంకోవైపు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కావడంతో ఈ వేడుకల్లో ఫ్యామిలీ సందడి పెరిగేలా చేసిందని చెప్పుకుంటున్నారు. ఈ ఏడాదిలో తమ కుటుంబాల్లో జరిగిన ఒడిదుడుకులను వివరిస్తూనే.. వాటిని అధిగమించేందుకు చేసిన ప్రయత్నాలను చెప్పుకుంటే కొంతవరకు వారు సమస్యల నుంచి బయటపడే అవకాశం ఉంది. ఈ వేడుకలు చాలా కుటుం బాల్లో మార్పు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇటు ఫ్యామిలీ సందడితోపాటు అటు స్నేహితుల కలయికతో కొత్త సంవత్సర వేడుకల్లో జోష్ ఉండనుంది.

రూ.42.26 కోట్ల మద్యం దిగుమతి

కొత్త సంవత్సరం వేడుకలకు పాలమూరు యువత సిద్ధమవుతున్నది. అయితే న్యూ ఇయర్ వేడుకల కోసం మద్యం దుకాణాదారులు లిక్కర్‌గా భారీ స్థాయిలో దిగుమతి చేసుకున్నారు. మద్యం ప్రియులను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి జిల్లాలో ఉన్న 230 మద్యం దుకాణాల నిర్వాహకులు తిమ్మాజిపేట, పెబ్బేర్‌లోని మద్యం డిపోల నుంచి మూడు రోజుల్లో రూ.42.26 కోట్ల విలువైన లిక్కర్ స్టాక్‌ను దుకాణాల్లో నిల్వ చేసుకున్నారు. ఈ ఏడాది 31 వేడుకలకు ప్రభుత్వం మద్యం దుకాణాలకు అర్ధరాత్రి 12 గంటల వరకు, బార్లకు ఒంటి గంట వరకు అనుమతి ఇవ్వడంతో మద్యం విక్రయాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

మహబూబ్‌నగర్‌లో ఎస్ఎస్ఏ ఉద్యోగులు.. ఆకలి కడుపులతో ఆటవిడుపు

కాలే కడుపులతో ఆటవిడుపు..

- సమగ్ర శిక్షా ఉద్యోగుల వినూత్న నిరసన

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 30 : ఉద్యోగ క్రమబద్ధీకరణ కోరుతూ ఉమ్మడి జిల్లాలోని సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యో గులు 21 రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రజాపాలన ప్రభుత్వం ఏ మాత్రం ఉలుకూ పలుకు లేకుండా ఉంది. దీని ప్రభావం నిరుపేదలు, అనాథ విద్యార్థుల భవితపై పడుతోంది. గతేడాది పీసీసీ అధ్యక్ష హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ.. సమ్మె బాట పట్టారు ఎస్ఎస్ఏ ఉద్యోగులు. ఫలితంగా ఉమ్మడి జిల్లాలోని కేజీబీవీల్లో బోధన కుంటుపడింది. బోధన కోసం ప్రత్యామ్నాయంగా చేపడు తున్న చర్యలను విద్యార్థినులు వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగుతున్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు సైతం ప్రభుత్వ తీరును నిరసిస్తూ రోజుకో వినూత్న రీతిలో సమ్మెను కొనసాగిస్తున్నారు. సోమవారం 'కాలే కడుపులతో ఆటవిడుపు' అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. చిన్నప్పుడు ఆడిన ఆటలను మరోసారి పునరుచ్చరణ చేసుకుంటూ తొక్కుడు బిళ్ల, బారకట్ట, మ్యూజికల్ చైర్, కళ్లకు గంతలు కట్టుకుని తమ న్యాయమైన డిమాండ్లు సాధించే దాకా సమ్మె విర మించేది లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు. కార్యక్రమాల్లో జేఏసీ మహబూ బ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, వర్కింగ్ ప్రెసి డెంట్ ఖాజా మైనొద్దీన్, కోశాధికారి ఎండీ ఇక్రం, నాయకులు హర్షవర్ధన్, చెన్నయ్య, ప్రశాంతి, పావని, కవిత, మాధవి, జ్ఞానేశ్వరీ, హరిత, ఇందిరా, చెన్నయ్య, గీతారాణి, మమత, గంగమ్మ, శ్రీనివాసులు, ఇంతియాజ్, వేణుగోపాల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నారాయణపేట, డిసెంబర్ 30 : సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పలువురు ఎస్ఎస్ఏ ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కూడా కొనసాగింది. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల అరెస్ట్..

సమగ్ర శిక్షా ఉద్యోగులు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న సమాచారంతో జిల్లాలోని పలుమండలాల్లో ఎస్ఎస్ఏ ఉద్యోగులను ముందస్తు అరెస్టు చేసి విడుదల చేశారు. ఈ ఘటనపై సమగ్ర శిక్షా ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వలేదని, అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు.

ముందస్తు అరెస్టు

కృష్ణ, డిసెంబర్ 30 : మండలంలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని పలు గ్రామాలకు చెందిన ఉద్యోగులను కృష్ణ పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. కాగా జిల్లా జేఏసీ వైస్ ప్రెసిడెంట్ నరేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. తాము అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వలేదని, దీక్షా శిబిరానికి వెళ్తుంటే అడ్డుకొని పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. అరెస్టు అయిన వారిలో మండలానికి చెందిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Smt. Umarani W/o D.Raghavender, aged 40 years, Occ: Pvt. Teacher, R/o H.No.3-180/1, Mohammedabad Village & Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house bearing No.3-3/180, total extent 179.83 Sq.yards, Ground floor Shabad stone plinth area 903.50 Sq.fts., situated within the limits of Mohammadabad Village & Mandal, Mahabubnagar Dist. **bounded by: East:** 8ft Road, **West:** House of G. Rajeshwar, **North:**Open place and House of Rajeshwar, **South:** 4, 6 ft sheri, House of B. Vimalamma.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, M. Narender S/o Myathari Masaiah, aged 32 years, Occ: Agriculture R/o H.No.2-117, SC Colony, Peddadarpally Village, Hanwada Mandal, Mahabubnagar Dist, **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-I గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-I వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house bearing No.1-451 total extent 142.94 Sq.yards, Mangalore tiles plinth area 307.62 Sq.fts., situated within the limits of Peddadarpally Village of Hanwada Mandal, Mahabubnagar Dist. **bounded by: East:** Ambedkar Statue, Peddadarpally Village road, **West:** 3 ft sheri, House of M. Dasthaiah, **North:**Open place of K. Shekhar, **South:** 16 ft. road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయములో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పోలీసులు నిబద్ధతతో పనిచేయాలి

- ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా 16,833 కేసులు
- మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ
- డీఐజీ కార్యాలయంలో వార్షిక తనిఖీలు

డీఐజీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న మల్టీ జోన్-2 ఐజీ సత్యనారాయణ

మహబూ బ్‌నగర్, డిసెంబర్ 30 : పోలీసు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని మల్టీ జోన్ 2 ఐజీ సత్యనారాయణ సూచించారు. సోమవారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జోగుళాంబ జోన్ 7 డీఐజీ కార్యాలయంలో ఐజీ వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024లో మొత్తం 16,833 కేసులు నమోదు కాగా, వీటిలో 3,784 కేసులు పరిశీలనలో ఉన్నాయన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లాలో అత్యధికంగా 5,896 కేసులు నమోదు కాగా, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,770 కేసులు, వనపర్తి జిల్లాలో 3,538 కేసులు, గద్వాల్ జిల్లాలో 2,419 కేసులు, నారాయణపేట జిల్లాలో అత్యల్పంగా 2,210 కేసులు నమోదైట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హత్యలు 84, హత్యాయత్నం కేసులు 78, దొంగతనాలు 1608, సొమ్ము దొంగలించబడినది రూ.11,10,83,316 కాగా 3,42,37,750 రికవరీ చేసినట్లు చెప్పారు. కిడ్నాప్ కేసులు 202, లైంగికదాడికి సంబంధించి 315, చీటింగ్ 779, రోడ్డు ప్రమాదాలు 1559 నమోదు అయ్యాయని వివరించారు. ఆయన వెంట డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, మహబూ బ్‌నగర్ ఎస్పీ జానకి ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులే : ఎస్పీ

మహబూ బ్‌నగర్, డిసెంబర్ 30 : న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్పీ డీ జానకి హెచ్చరించారు. సోమవారం ఎస్పీ మాట్లాడుతూ కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంతంగా ప్రజలందరూ జరుపుకోవాలన్నారు. నేడు 31రాత్రి అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తని ఖీలు నిర్వహిస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసు నిబంధనల ప్రకారం వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజాజీవనానికి భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్లర్లు, నిబంధనలు అతిక్రమించినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

నారాయణపేట, డిసెంబర్ 30 : ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎస్పీ లింగయ్య అన్నారు. వార్షిక తని ఖీల్లో భాగంగా సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి మాట్లాడారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ శాఖ నూతన టెక్నాలజీపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. వాహనాల తని ఖీలు చేపట్టాలని, ప్రజలు, మహిళల రక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి

ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని డీఎస్పీ లింగయ్య సూచించారు. డీఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 31 రాత్రి జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్లపై కేక్ కటింగ్, ఈవ్ టీజింగ్, న్యూసెన్స్ చేస్తే అరెస్టు చేస్తామని, బహిరంగ ప్రదేశాలలో డీజేలు, సౌండ్ బాక్స్‌లు ఉపయోగించరాదని హెచ్చరించారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయంలో మూసివేయాలన్నారు. పోలీసుల ఆంక్షలు అతిక్రమించినట్లయితే ప్రజలు డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రజావాణికి 4 ఫిర్యాదులు..

పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 4 ఫిర్యాదులు వచ్చాయి. డీఎస్పీ లింగయ్య బాధితులతో నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత సీఐలు, ఎస్సైలకు ఫోన్‌లో ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో సీఐ శివ శంకర్, ఎస్సై వెంక ట్వేర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే 35 శాతమేనా?

- ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలి
- కలెక్టర్ విజయేందిరబోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 30: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే కొన్ని పంచాయ తీల్లో 35 శాతం కంటే తక్కువగా ఉందని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ విజయేందిర బోయిసూచించారు. సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో, వీడియో కాన్ఫరెన్స్‌లో మండల ప్రత్యేకాధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై కలెక్టర్ సమీక్షించారు. సీసీకుంట, గండీడ్, భూత్పూరు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీల్లో దరఖాస్తుల సర్వే జిల్లా సరాసరి కంటే తక్కువ ఉందన్నారు. ఇండ్ల దరఖాస్తుల సర్వేలో వెనుకబడిన పంచాయతీల్లో ప్రత్యేక శ్రద్ధ కనబర్చి సర్వే త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని ఈజీఎస్ ద్వారా చేసిన పనులకు చెల్లిం పులు పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన పనులకు సంబంధించి అధికారి పునఃపరిశీలన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలి

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 82 దరఖాస్తులు అందగా వాటిని సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలకు నివేదించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్ పాల్గొన్నారు.

లోకల్ కంప్లెయింట్ కమిటీ సమావేశం : మహిళలకు పని ప్రదేశంలో స్వేచ్ఛాయుత మైన పని వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో లోకల్ కంప్లెయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారిణి జరీనాబేగం, జిల్లా మాస్ మీడియా అధికారిణి మంజుల, డీఆర్‌డీఏ డీపీఎం నాగమ్మలక్ష్మి, ఎంపీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఎన్జీవో గోవర్ధని, లీగల్ సెల్ కౌన్సిలర్ అరుణ పాల్గొన్నారు.

మాదారం నుంచి నడిచి వస్తున్న విద్యార్థినులు

బస్సు వేళలు మార్చాలి

మరికల్, డిసెంబర్ 30 : మరికల్ మండలంలోని మాధవరం, తీలేరు, పల్లెగడ్డ గ్రామాలకు విద్యార్థుల కోసం వేసిన ఆర్టీసీ బస్సువేళలు మార్చాలని విద్యార్థులు కోరుతున్నారు. పై గ్రామాల నుంచి నిత్యం మరికల్‌లోని వివిధ పాఠశాలలకు వందమందికి పైగా విద్యార్థులు పాఠశాలలకు వస్తుంటారని అయితే ఉదయం 9 గంటలకు పాఠశాలలు ఉండగా బస్సు మాత్రం 10 గంటలు దాటిన తర్వాతే గ్రామానికి వస్తుండడంతో నిత్యం విద్యార్థులు కాలినడకన పాఠశాలకు వస్తున్నారు. అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సు వేళలు మార్చి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వాకింగ్ ట్రాక్ కోసం సర్వే

జడ్చర్ల, డిసెంబర్ 30 : జడ్చర్లలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో సింథటిక్ వాకింగ్ ట్రాక్ వేయడానికి అధికారులు సర్వే నిర్వహించారు. రూ.10 కోట్లతో క్రీడా మైదానంలో మార్నింగ్ వాక్ చేసే వాకర్స్ కోసం సింథటిక్ వాకింగ్ ట్రాక్ వేయనుండటంతో సోమవారం మహబూ బ్‌నగర్ పంచాయతీరాజ్ డీఈ విజయ శేఖర్, జడ్చర్ల ఏఈ ఉపేందర్ రెడ్డి సర్వే నిర్వహించారు. ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ జిల్లా యూత్, స్పోర్ట్స్ అధికారి అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ(సాట్స్)నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు 400 మీటర్ల పొడవు, 8లైన్లుగా సింథటిక్ వాకింగ్ ట్రాక్, వాష్ రూంలను ఏర్పాటుకు ఏస్టిమేషన్, మ్యాప్ డిటోయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసినట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

మూసాపేట, డిసెంబర్ 30 : అడ్డాకుల మండలంలోని తిమ్మాయపల్లితండాకు పాత్లావత్ గోపాల్(53) అనా రోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందగా కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రాజేశ్వర్‌రావు వెల్లడించారు.

అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

పాలమూరులో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మహబూ బ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 30 : అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏండ్ల భారత రాజ్యంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యంగ నిర్మాతను అవమానించేలా రాజ్యసభలో అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ అమిత్‌షా చేసిన వాఖ్యలపై బీజేపీ తన వక్ర బుద్ధిని ప్రదర్శించుకున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆ పార్టీల నాయకులు గోపాల్, పరమేశ్వర్ గౌడ్, రాంచందర్, కురుమూర్తి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలి

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, డిసెంబర్ 30 : జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవల్ స్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాగనూర్ మండలం అడవి సత్యవార్‌కు చెందిన నలుగురు రైతులు, వర్కూర్‌కు చెందిన ఒక రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా ఆ అంశంపై సంబధిత శాఖ అధికారులతో చర్చించారు. మైనింగ్ ఏడీ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలు సరిగ్గా ఉన్నాయని, దరఖాస్తుదారుల పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వొచ్చని తెలిపారు. ఇసుక తరలించే సమయంలో సీసీ కెమెరాలు, వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ, నీటిపారుదలశాఖ, పంచాయతీ కార్యదర్శుల తో కలిపి టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి ఇసుక తరలింపుపై పర్యవేక్షణ చేయించాలని కలెక్టర్ సూచించారు.

డ్రగ్స్ నిషేధాన్ని అమలు చేయాలి

జిల్లాలో మాదక ద్రవ్యాల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల నిషేధంపై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ మాత్రమే కాకుండా ఎక్సైజ్ అధికారులు మాదక ద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి 39 అర్జీలు వచ్చాయి. ఫిర్యాదుదారులతో దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో రాంచందర్, డీఎస్పీ లింగయ్య, భూగర్భ జలవనరుల శాఖ అధికారిని రమాదేవి, రవాణాశాఖ అధికారిని మేఘాగాంధీ, డీపీవో కృష్ణ పాల్గొన్నారు.

సర్వే వందశాతం పూర్తి చేయాలి

ఊట్కూర్, డిసెంబర్ 30 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వందశాతం పూర్తి చేయాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కృష్ణ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం నాటికి సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో 89 శాతం సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో ధనుంజయగౌడ్ వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారి ఉమాపతి సర్వేను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు హైకోర్టు మాజీ న్యాయమూర్తి రాక

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 30 : షెడ్యూల్డ్ ఉపకులాల వర్గీకరణపై అధ్యయనానికి తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా.జస్టిస్ షమీమ్ అక్తర్, కమిటీ సభ్యులు ఈ నెల 31న జిల్లాకు రానున్నారని కలెక్టర్ విజ యేందిర బోయిసోమవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌ల